1 St Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 353 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 353 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 23 December 2025 PAGES : 8 PRICE : 3/-

## నేడు సీఎం చంద్రబాబు

# 'క్వాంటం టాక్'...



**50 వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం**

**నేడు టెక్ విద్యార్థులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**క్వాంటం ప్రోగ్రామ్‌కు 50 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్లు**

**నమోదు చేసుకున్నవారిలో 51 శాతం మంది అమ్మాయిలే!**

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్‌లో ఇంటర్న్‌షిప్**

**అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**

క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 'క్వాంటం టాక్' పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (డిసెంబరు 23) ఉదయం 9:30 గంటలకు టెక్ విద్యార్థులను ఉద్దేశించి డిజిటల్ మాధ్యమం ద్వారా ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలైన క్యూబిట్, వైసర్‌లతో కలిసి ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం కేవలం 10 రోజుల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 51 శాతం మంది మహిళా విద్యార్థులే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన -మిగతా 2లో

## ఆధార్‌తో చెల్లింపులు... సంక్షేమ పథకాల దుర్వినియోగానికి అడ్డుకట్ట!

**ఆధార్ అనుసంధానంతో 12.7 శాతం తగ్గిన సంక్షేమ నిధుల దుర్వినియోగం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**

దేశంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం సంక్షేమ పథకాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విధానం వల్ల నిధుల దుర్వినియోగం 12.7 శాతం మేర తగ్గింది. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) వ్యవస్థను ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలను అందించగలుగుతోంది. ఇప్పటివరకు డీబీటీ ద్వారా రూ.47 లక్షల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ప్రక్రియ వల్ల నకిలీ, అనర్హుల ఏరివేత సులభమైంది. ముఖ్యంగా, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద -మిగతా 2లో

## ఆరెస్సెస్‌కు రాజకీయ ఎజెండా లేదు

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,డిసెంబర్ 22)**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు (ఆరెస్సెస్) ఎటువంటి రాజకీయ ఎజెండా లేదని, ఆ కోణంలో చూడటం తప్పని ఆ సంస్థ అధినేత మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. సంస్థపై కొన్ని వర్గాల ప్రజల్లో కొన్ని అపోహలున్నాయని, దీనివల్ల తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొన్నారు. ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోల్‌కతాలోని సైన్స్ సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'సంఘ్‌కు శత్రువులెవరూ లేరు. కానీ సంస్థ ఎదుగుదలతో సంకుచిత మనస్తత్వాలున్నవారి -మిగతా 2లో

## రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు పనులు ముమ్మరం: మంత్రి నారాయణ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**



రాజధాని పరిధి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే పనులను ముమ్మరం చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు డీపీఆర్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందని.. వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామన్నారు. 6 నెలల్లో గ్రామాల్లోని పనులన్నీ పూర్తిచేస్తామని వివరించారు. సోమవారం వడ్డమానులో రహదారిని ప్రారంభించిన అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. రాజధానిని గుంటూరు, -మిగతా 2లో

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**

యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు.

"కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని -మిగతా 2లో

## బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం

**ఆబ్కారీ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**ఆదాయం కాదు... ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని సూచన**

**లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన**

**ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని ఆదేశం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**

రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు.

బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టు షాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపుల నియంత్రణకు -మిగతా 2లో

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము



**ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,డిసెంబర్ 22)**

హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. ఈ సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి తిరుగుపయనమయ్యారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబర్ 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో -మిగతా 2లో

## కాంగ్రెస్ తప్పులు అన్నీఇన్నీ కావు

**అస్సాంలో విమర్శలతో విరుచుకుపడ్డ మోదీ**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,డిసెంబర్ 22)**

దేశంలో కాంగ్రెస్ లెక్కలేనన్ని తప్పులు చేసిందని, గత 11 ఏళ్లలో ఎన్నింటిని సరిచేసినా ఇంకా మిగిలే ఉంటున్నాయని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు అది పాల్పడుతోందని, బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు వచ్చి అస్సాంలో స్థిరపడేందుకు సాయపడుతోందని ఆరోపించారు. అస్సాంలో రెండోరోజు పర్యటనలో భాగంగా.. డిబ్రూగఢ్ జిల్లా నామ్‌రూప్‌లో



రూ.10,601 కోట్లతో నిర్మించతలపెట్టిన ఎరువుల కర్మాగారానికి ఆదివారం ఆయన భూమిపూజ చేసి, బహిరంగ సభలో ప్రసంగించారు. "ఓటుబ్యాంకును బలోపేతం చేసుకునేందుకు బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులు వచ్చి ఇక్కడి అడవులు, భూముల్లో స్థిర నివాసం ఏర్పరచుకోవాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. వాళ్లకు కావాల్సినవి ఓట్లేగానీ ప్రజలు కాదు. అందుకే ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తోంది. నేను ఏ మంచి చేయాలన్నా వాళ్లు వ్యతిరేకిస్తారు. అస్సాం గుర్తింపు, అస్తిత్వం, గర్వించదగ్గ విషయాలను -మిగతా 2లో

## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 22)**

దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శ్రీకారం చుట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయనని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన



అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ర్యాలీలో రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వాజ్‌పేయీ గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు. ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయీ. అందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తే మంచి సేవ చేయొచ్చని నిరూపించిన నేత ఆయన. అణు పరీక్షలు చేస్తే భారత్‌పై ఆంక్షలు విధిస్తామని ఇతర దేశాలు హెచ్చరించినా ధైర్యంగా నిలబడ్డారు. మా దేశానికి -మిగతా 2లో

## రాధా డిగ్రీ కాలేజీలో క్యాంపస్ సెలక్షన్స్




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 22)**

స్థానిక సిద్ధార్థ నగర్ లోని రాధా డిగ్రీ కాలేజ్ నందు సోమవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ కంపెనీ అయిన స్పార్క్ ఎడెక్స్ ద్వారా ఇంటర్వ్యూస్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 20 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా కంపెనీ హెచ్ ఆర్స్ వీరికి గ్రూప్ డిస్కర్షన్, జామ్ రౌండ్ మరియు ఫేస్-టు- ఫేస్ ఇంటర్వ్యూస్ ద్వారా ఉద్యోగాలకి ఎంపిక చెయ్యడం జరిగింది. వీరిలో 7 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కే. హరీష్ కుమార్ తెలియజేశారు. వీరికి వార్షిక వేతనం కింద రూ. 1.80 నుంచి రూ. 2 లక్షలు ఇస్తారని కంపెనీ హెచ్ ఆర్స్ తెలియజేశారు. విద్య తో పాటు ఉద్యోగం అవకాశం కలిపించేలా వారికి 100% శాతం ప్రోత్సాహం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సెక్రటరి అండ్ కరస్పాండెంట్ కె వి రాధాకృష్ణమూర్తి, ఉద్యోగ కల్పణాధికారి పి హనుమంతరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా రామానుజన్ జయంతి





**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, డిసెంబర్ 22)**

నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామ పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళు లర్పించారు. పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. రామానుజన్ జీవిత విశేషాలను గణితం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన గణిత మోడల్స్ మరియు పోస్టర్స్ తో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాత చెరుకుంపాలెం మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొండలరావు గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శన ప్రారంభించారు. గణితంలో ప్రావిణ్యత కలిగిన వారు జీవితంలో అత్యంత ఉన్నత స్థితికి చేరుకోగలరని విద్యార్థులకు తెలియజేస్తూ చక్కగా చదువుకోవాలని సూచించారు. మరొక ఆత్మీయ అతిథిగా హాజరైన యాసిన్ మాస్టర్ మాట్లాడుతూ గణిత ప్రదర్శనలో చక్కటి మోడల్స్ ప్రదర్శించారని, విద్యార్థుల వివరణ చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఇదేవిధంగా చక్కగా చదువుకుంటూ ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం అతిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెూటల్ మౌంట్ రాయల్‌ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 22)**

మండలంలోని ముప్పాలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దిరిశానం పిచ్చిరెడ్డి, కంది మాలకొండారెడ్డి, కుందూరు నారాయణరెడ్డిలు కలిసి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నూతనంగా నిర్మించిన హెూటల్ మౌంట్ రాయల్‌ని సోమవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి జరిగి అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. హెూటల్ నిర్వాహకులు కదిరి బాబురావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి లక్ష్మీరెడ్డి, ఎస్ నరసారెడ్డి, వెంకటరెడ్డి, చిట్టాల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## నేడు సీఎం చంద్రబాబు 'క్వాంటం టాక్'...

మానవ వనరులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏపీలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్‌మ్యాప్‌ను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 3 వేల మందికి ఉన్నత స్థాయి శిక్షణ ఇవ్వనున్నారు. వీరి నుంచి ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, రాబోయే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసర్ డైరెక్టర్ ప్రాచీ వఖారియా వంటి ప్రముఖులు పాల్గొననున్నారు.

## ఆధార్‌తో చెల్లింపులు... సంక్షేమ పథకాల దుర్వినియోగానికి అడ్డుకట్ట!

వివిధ రాష్ట్రాలు సుమారు 2.12 కోట్ల బోగస్ రేషన్ కార్డు లబ్ధిదారులను తొలగించాయి. దీంతో పాటు, భారత విశిష్ట ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) కూడా నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కీలక చర్యలు చేపట్టింది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (%ప్రస్త్ర%) నుంచి సమాచారం సేకరించి, మరణించిన వారి 2 కోట్లకు పైగా ఆధార్ నంబర్లను శాశ్వతంగా డీయాక్టివేట్ చేసింది. ఒకసారి రద్దు చేసిన ఆధార్ నంబర్‌ను మరెవరికీ కేటాయించబోమని యూఐడీఏఐ స్పష్టం చేసింది.

అయితే, డీబీటీ విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో వెల్లడించింది. డేటా అనుసంధానంలో బలహీనతల కారణంగా సరైన తనిఖీలు లేకుండానే కోట్లాది రూపాయలు పంపిణీ అయ్యాయని తెలిపింది. మరోవైపు, ఆధార్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. 2025 నవంబర్ నెలలో 231 కోట్ల ఆధార్ ఆధారిత లావాదేవీలు జరిగాయి. ఇది గతేడాదితో పోలిస్తే 8.47 శాతం ఎక్కువ. ఫేస్ అథెంటికేషన్, ఈ-కేవైసీ వంటి సేవలు ఈ వృద్ధికి దోహదపడుతున్నాయి. ఈ విధానాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, సంక్షేమ ఫలాల పంపిణీకి మద్దతుగా నిలుస్తున్నాయి.

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా: పవన్ కల్యాణ్

పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి" అని పవన్ పేర్కొన్నారు.

## రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు పనులు ముమ్మరం: మంత్రి నారాయణ

విజయవాడ సహా పలు ప్రాంతాలకు అనుసంధానించే రోడ్డు పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. వెస్ట్ బైపాస్‌ను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కరకట్టకు సమాంతరంగా సీఆర్‌డీఏ రోడ్డును మంగళగిరి రోడ్డుకు అనుసంధానిస్తామన్నారు. దేశానికి మాజీ ప్రధాని వాజ్‌పేయి చేసిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ రాజధానిలో ఆయన విగ్రహాన్ని ఈనెల 25న ఆవిష్కరిస్తామని చెప్పారు.

## ఆరెస్సెస్‌కు రాజకీయ ఎజెండా లేదు

దుకాణాలు మూతపడతాయని కొందరి భయం. ఆరెస్సెస్‌పై అభిప్రాయాలను వెల్లడించడంలో ప్రజలకు స్వేచ్ఛ ఉంది. అయితే అవి వాస్తవాలకు అనుగుణంగా ఉండాలి. ఊహాజనితంగా, సెకండరీ సోర్స్ అధారంగా ఉండకూడదు. ఈ విషయంలో ప్రజలకు వాస్తవాలను ప్రజలకు వివరించేందుకే దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో ప్రసంగాలను ఏర్పాటు చేశాం' అని భాగవత్ తెలిపారు.

**హిందూ సమాజం అభివృద్ధికే..**

హిందూ సమాజం అభివృద్ధి, పరిరక్షణకే ఆరెస్సెస్ పని చేస్తోందని భాగవత్ స్పష్టం చేశారు. 'భారత్ మళ్లీ విశ్వ గురువుగా అవతరించనుంది. ఈ ప్రక్రియలో ప్రజలను సంసిద్ధులను చేయడానికి సంఘ్ పని చేస్తుంది. ఇందులో భాగంగానే కోల్‌కతా, దిల్లీ, ముంబయి, బెంగళూరులలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. హిందూ సమాజ శక్తిని మేల్కొలుపుతాం. అది కచ్చితంగా జరిగి తీరుతుంది. వికసిత భారతమూ సంభవమే. అది కొంత మంది చెడ్డవారికి నచ్చడం లేదు. అందువల్లే సంఘ్‌లాంటి సంస్థలపై దుష్ప్రచారం చేస్తున్నారు' అని పేర్కొన్నారు.

**పొరుగు మంచిగుంటే మనమూ..**

'గతంలో భారత్‌లో భాగంగా ఉన్న పొరుగు దేశాల్లో సుస్థిర పరిస్థితులుంటే మనకూ మంచిదే. అటువంటి అంశాల్లో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే సమాజాలు, ప్రజల మధ్య సంబంధాల కోసం సంఘ్ కృషి చేస్తుంది' అని భాగవత్ తెలిపారు.

**స్వదేశీకి ఊతమివ్వాలి**

మన దేశంలో తయారయ్యే వస్తువులను విదేశాల నుంచి తెచ్చుకోవడం సబబు కాదని భాగవత్ అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా స్వదేశీ ఉద్యమానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. విదేశీ భాషలకు బదులు మాతృభాషను వాడాలని సూచించారు. 'మీరు బెంగాలీ ప్రజలైతే.. ఇంటి ముందు వెల్‌కమ్‌కు బదులుగా స్వాగతం అని బోర్డులు పెట్టండి' అని సూచించారు.

## బెల్టు షాపుల కట్టడికి హర్యానా మోడల్‌పై అధ్యయనం

హర్యానా మోడల్‌పై అధ్యయనం చేయాలని నిర్దేశించారు.

సచివాలయంలో సోమవారం నాడు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

**పెరిగిన మద్యం విక్రయాలు**

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు...రూ. 8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ. 7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%--%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని... ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ. 8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు**

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%--%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

## హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది... ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

'ఎట్ హోమ్' విందును ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా రాష్ట్రపతి శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ సమయంలో రాష్ట్రపతి నిలయం నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు. 1860లో నిర్మించిన ఈ భవనం, 1948లో హైదరాబాద్ భారత్‌లో విలీనమైన తర్వాత రాష్ట్రపతి విడిది కేంద్రంగా మారింది.

## కాంగ్రెస్ తప్పులు అన్నీఇన్నీ కావు

వాళ్లు పట్టించుకోరు. భాజపా మాత్రం వీటిని కాపాడుతోంది. కాంగ్రెస్ బుజ్జగింపులు, ఓటుబ్యాంకు రాజకీయాలు అనే విషం నుంచి అస్సాంను కాపాడుకోవాలి. దీనికి భాజపా డబుల్ ఇంజిన్ సర్కారు ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది" అని ప్రధాని చెప్పారు. ఈశాన్యం వృద్ధిలోకి రానిదే దేశం అభివృద్ధి చెందదన్నారు.

**రైతుల్ని విస్మరించారు :** కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని, పాతబడిన ఎరువుల కర్మాగారాలు మూతపడిపోయినా పట్టించుకోలేదని ప్రధాని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల టన్నులు ఉండగా, ఇప్పుడు 306 లక్షల టన్నులకు చేరిందని వివరించారు. అస్సాం ఆందోళనలో ప్రాణాలు కోల్పోయిన 860 మందికి గువాహటిలో స్మారక కేంద్రం వద్ద మోదీ నివాళులర్పించారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మపుత్ర నదిలో ప్రయాణికుల నౌకలో ప్రధాని విహరించి, విద్యార్థులతో 'పరీక్షా పే చర్చ'లో పాల్గొన్నారు.

## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయీ

ఏం కావాలో మేం నిర్ణయించుకోగలమని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను పెట్టిన ఘనత ఆయనది. దేశంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అక్కడ కూడా అభివృద్ధి చేశారు. చంద్రయాన్‌కు వాజ్‌పేయీనే పునాది వేశారు. ఆయనతో సీఎం చంద్రబాబుకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. రోడ్లు, ఐటీ రంగాల్లో అప్పట్లో వీరిద్దరూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా ఈనెల 25న అమరావతిలో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించనున్నారు" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు అంగరంగ వైభవంగా శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు

### ముందస్తు క్రిస్మస్ సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 22)**

మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ హై స్కూల్ నందు సోమవారం ఎంతో ఘనంగా, ఉత్సాహంగా శ్రీనివాస రామానుజన్ బర్త్ డే సెలబ్రేషన్స్ అదేవిధంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థలు అధినేత శ్రీ పెనుగొండ పవన్ కుమార్ మరియు కమల కాన్సెప్ట్ హై స్కూలు ప్రిన్సిపల్ శ్రీ ఎం. పెద్ద పుల్లయ్య ముఖ్యఅతిలుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పవన్ కుమార్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులు అందరు కూడా అభిరుచిని జిజ్ఞాసను కలిగి ఉండాలని గణితం అనేది మన నిత్యజీవితంలో ఒక సబ్జెక్టు గా మాత్రమే కాకుండా నిజం జీవితం లో భాగంగా ఉండాలని తెలియజేశారు. గణితం వల్ల విద్యార్థుల్లో శ్రస్పజనాత్మకత, పెంపుతుందని అదేవిధంగా విద్యార్థులందరూ కూడా గణితాభివృద్ధి అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ గణితం పట్ల అవగాహన గణిత సూత్రాలను వాటి యొక్క అన్వయ క్రమాన్ని అలవర్చుకొని మేధావులైనటువంటి గణిత శాస్త్రజ్ఞులను ఆదర్శంగా తీసుకొని భావి భారత సమాజంలో ఆదర్శవంతులుగా ఉండాలని అదే విధంగా ఈ యొక్క తరం గడిచినటువంటి మేధావులను గుర్తించుకొని రాబోవు తరాలకి మార్గదర్శకులుగా నిలవాలని ఇంకా ఎన్నో శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత్ ముందు ఉండాలని అది కేవలం విద్యార్థుల ద్వారమే సాధ్యమవుతుందని వారు అభిలాషించారు. అనంతరం జరిగినటువంటి విద్యార్థుల యొక్క గణిత నమూనాల ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దాదాపుగా 200 పై గా గణిత నమూనాలను ప్రదర్శించడం జరిగింది అనంతరం పాఠశాల ఆవరణ లో నిర్వహించినటువంటి ముందస్తు క్రిస్మస్ వేడుకలనుపాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లయ్య గారి మాట్లాడుతూ క్రిస్మస్ అనేటువంటిది ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని అదేవిధంగా ప్రభువైనటువంటి ఏసు క్రీస్తు సూచించినటువంటి ప్రేమ, కరుణ,దయ,జాలి వంటి సద్గుణాలు పిల్లలందరిలో కూడా పెంపొందించాలని వారు ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలతోటి అలరించారు. ఆ తరువాత విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. పలువురు వక్తలు ఉపాధ్యా యులకు,విద్యార్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యేయతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యా ప్రయత్నం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)**

దార్ల ఏసమ్మ అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన టంగుటూరు మండలం యరజర్ల గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే దార్ల ఏసమ్మ ఇంటి వద్దనే చిల్లర కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తుంది. ఆమె భర్త ఆటో డ్రైవర్‌గా పని చేస్తాడు. ఆమెకు ఇద్దరు పిల్లలు. అయితే ఆమె భర్త ఆమె మీద అనుమానంతో ప్రతి చిన్న విషయానికి గొడవ పెట్టుకుని తిడుతూ ఉంటాడు. ఆమె ఎన్నిసార్లు నచ్చ చెప్పినను ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని మనస్తాపం చెంది సోమవారం ఉదయం కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు పేస్ట్‌ను కలుపుకొని తాగింది. విషయం తెలుసుకున్న ఆమె తమ్ముడు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకొని వచ్చి చేర్పించారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 23.12.25 మంగళవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చు

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత






**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 22)**

సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పట్టుదలతో ఉద్యోగాలు సాధించిన వారు శిక్షణను కూడా విజయవంతంగా పూర్తి చేసుకుని అదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభ కార్యక్రమము సోమవారం ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హోంమంత్రి వంగలపూడి అనితతో పాటు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పిటిసి ప్రిన్సిపాల్ జి ఆర్ రాధిక, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డీసీపీ (అడ్మిన్) కెజివి సరిత, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడడంలో ఫ్రంట్ లైన్ రనర్స్ గా కానిస్టేబుళ్ళ సేవలు ఎంతో విలువైనవన్నారు. వృత్తికి గౌరవం తెస్తూ, ప్రజల్లో ధైర్యం నింపుతూ, నేరస్తుల గుండెల్లో భయం పుట్టిస్తూ విధుల నిర్వహణలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. 4 లక్షల మంది పోటీదారుల నుంచి 6,100 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో 20,000 పోస్టుల లోటును హోం మంత్రి, మానవ వనరుల మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకోని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ముఖ్యమంత్రి గారు, ప్రతి సంవత్సరం రిక్రూట్‌మెంట్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మిగిలిన 15,000 పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. ట్రైనీలు పోలీస్ శాఖలో మాత్రమే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, మంచి పనితనంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ట్రైనీ లకు ఇచ్చే స్టయిఫండ్ రూ.4,500ల నుండి రూ.12,000లకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రంగాల్లోనూ మహిళలు రాణిస్తారని గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసు శిక్షణ పొందుతున్న వారి కోసం ప్రత్యేకంగా ఈ సారి ఒక డైటీషియన్ ను కూడా ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసు ఉద్యోగులకు శిక్షణను ఇస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ కట్టడి వంటి అంశాలపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని శిక్షణ తీసుకోబోతున్న వారికి ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కానిస్టేబుళ్ళకు స్టైఫండ్ ను రూ.4500 నుంచి రూ.12 వేలకు పెంచడమే దీనికి నిదర్శనం అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యూనిఫారం వేసుకున్న వారు ప్రజల్లో విశ్వాసం, నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. (తరువాయి 4లో...)

# రప్పా రప్పా వ్యాఖ్యలు జగన్ మూర్ఖత్వానికి నిదర్శనం

పిపిపి విధానంపై అర్థం లేని మాటలు
యువగళం సందర్భంగా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
వైద్య విద్యలో 75% సీట్లు పేదలకే
జగన్ ది పైశాచికానందం
మీడియాతో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 22)**

తాము అధికారంలోకి రాగానే పి పిపి విధానం అమలు చేసే వారందరినీ రప్పా రప్పా ఆడిస్తాను అనడం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనమని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ఒంగోలుకి విచ్చేసిన హోం మినిస్టర్ మీడియాతో పిపిపి విధానం పై జగన్‌వి అర్థం పర్థం లేని వ్యాఖ్యలు అని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ఇచ్చిన హామీల మేరకు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం యువతను ఎంపిక చేయటం జరిగిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశామన్నారు. జగన్ గంజాయి బ్యాచ్‌లను ప్రోత్సహిస్తూ, అసభ్యకరమైన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పిపిపి (తరువాయి 4లో...)

# ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు



అధికారులు నీరుకారి పోతున్నారు
దళితుల స్మశాన వాటిక పట్ల ఎందుకీ నిర్లక్ష్య వైఖరి
చీమకుర్తి క్రిస్టియన్‌పాలెం స్మశాన వాటికను కొలిచేందుకు అడ్డం
సాంకేతిక లోపమా...! అధికారుల నిర్లక్ష్యమా...!



**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 22)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేసుకుంటూ మెరుపు వేగంతో ముందుకు దూసుకు వెళ్తుంది. కూటమి నాయకులు కూడా తమ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను శరవేగంగా పూర్తి చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ కొందరు మున్సిపల్, రెవిన్యూ అధికారులు ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ లేని విధంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సోమవారం చీమకుర్తి క్రిస్టియన్ స్మశాన వాటిక, వాగు పోరంబోకు స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించేందుకు వచ్చిన మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది సర్వే పరికరాల సాంకేతిక లోపం కారణంగా సర్వేను వాయిదా వేయడం జరిగింది. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో చీమకుర్తి క్రిస్టియన్ పాలెం లో ప్రధానంగా వినబడిన సమస్య చీమకుర్తి క్రిస్టియన్ పాలెం స్మశాన వాటిక. (తరువాయి 4లో...)

# పంచాయతీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహాన్ని చూపాలి

మీ ప్రేమాభిమానాలు నా జీవితాంతం గుర్తుంచుకుంటా
ఇంతటి అభిమానం పొందడం నా పూర్వజన్మ సుకృతం
కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
మనం మాటలు చెప్పే వారం కాదు చేసి చూపిస్తాం
తుమ్మగుంట సభలో యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 22)**

ఏడాదిన్నర తర్వాత తాను మీ గ్రామమైన తుమ్మగంటకు వచ్చాను. మీరు నాకు చూపిన అపూర్వ స్వాగతం, ఆత్మీయత, ప్రేమాభిమానాలను నా జీవితాంతం గుర్తుంచుకుంటానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి భావోద్వేగ ప్రసంగం ద్వారా తెలిపారు. ఇంతటి చిన్న గ్రామ ంలో నాపై చూపిన అభిమానం మరువలేనిదన్నారు. మీ నుంచి ఇంతటి అబి.మానం పొందడం తన పూర్వజన్మ సుకృతం అని విగ్నేష్‌రెడ్డి తెలిపారు. తొలుత తుమ్మగుంట గ్రామ సరిహద్దు నుంచి సభా వేదిక వరకూ బంతిపూలు చల్లుతూ, తప్పెట్ల మోతతో యువత కేరింతల నడుమ ముందుకు సాగారు. మహిళలు ఆయనకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. తుమ్మగుంట గ్రామానికి చెందిన యువత ఎం చినబాబు (టోని) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్యాన్స్ ప్రోగ్రాం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ (తరువాయి 5లో...)



# ప్రతి కుటుంబానికి సురక్షిత త్రాగునీరు అందించడమే లక్ష్యం

ఎంపీ లావు, చీఫ్ విప్ జీవి
రేమిడిచర్లలో పైప్ లైన్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎంపీ, చీఫ్ విప్ జీవి



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 22)**

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గృహానికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గొల్లపల్లి మండలం రేమిడిచర్ల గ్రామంలో జేజేయం పథకం ద్వారా నిర్మాణం చేపట్టిన పైప్లైన్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా పైపులైన్ నిర్మాణానికి రూ.65 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి గృహానికి మంచినీటి కులాయిని ఏర్పాటు చేసి సురక్షిత త్రాగునీటిని అందించి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో పైప్లైన్ నిర్మాణానికి రూ.5.85 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జల్ జీవన్ మిషన్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. అలాగే రేమిడిచర్ల గ్రామంలో (తరువాయి 4లో...)

## ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు







క్రిస్టియన్ పాలెం కాలనీవాసులకు మనిషి చనిపోతే పూడ్చేందుకు ఆరడుగుల స్థలం కూడా లేని పరిస్థితి. పలుమార్లు కాలనీవాసులు అర్జీలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరిగిన ఎప్పటికప్పుడు స్మశాన వాటిక ఏర్పాటు పనులను నీరు కార్చే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు మనిషి చనిపోతే ఎక్కడ పూర్తి పెట్టాలో తెలియని పరిస్థితి, అయోమయంలో క్రిస్టియన్ పాలెం వాసులు ఉన్నారు. కూటమి నాయకులు పని పూర్తి చేసి క్రిస్టియన్ పాలెం వాసులకు స్మశానం ఏర్పాటు చేయడానికి ఎంత పరితపించినా అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు దానిని నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు. దొరికిందే సందని అదే కాలనీకి చెందిన కొందరు ఆక్రమణదారులు స్మశానంను ఆనుకొని ఉన్న వాగు పోరంబోకు లో కొంత భాగాన్ని ఆక్రమించి వెంచర్లు వేసి విక్రయిస్తున్నారు, మరికొందరు సొంత భూముల లాగా పశుగ్రాసం వేసి ఆక్రమించారు. మనిషి చనిపోతే పూడ్చేందుకు ఆరడుగుల స్థలం కూడా లేని పరిస్థితి. 16 ఎకరాలకు పైగా ఉండవలసిన స్మశానం మరియు వాగుపోరంబోకు స్థలాన్ని నాలుగు ఎకరాల యాభై ఆరు సెంట్లు రికార్డులలో చూపించడం గమనార్హం. అధికారులు, స్థానిక ప్రజలు ఏమరపాటుగా ఉంటే ఉన్న నాలుగు ఎకరాలు కూడా అదృశ్యమయ్యే పరిస్థితి ఉందని, తక్షణమే అధికారులు స్పందించి క్రిస్టియన్ పాలెం వాస్తవ్యులకు స్మశానం ఏర్పాటు చేసి ఆక్రమణకు గురవుతున్న వాగు పోరంబోకు స్థలానికి రక్షణ కల్పించాలని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్, రెవిన్యూ అధికారులు స్పందించి స్మశానం ఏర్పాటు చేసి వాగుపోరంబోకు స్థలానికి రక్షణ కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

## రప్పా రప్పా వ్యాఖ్యలు జగన్ మూర్ఖత్వానికి నిదర్శనం

విధానంతో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలలో 75 శాతం సీట్లు పేద విద్యార్థులకు దక్కుతాయని, పేదలకు ఉచిత వైద్య సేవ అందుతుందని హామీ ఇచ్చారు. జగన్ ది పైశాచిక ఆనందం అన్నారు. నేర ప్రవృత్తి అన్నారు. పిపిపి విధానంతో వైద్య కళాశాలలో ఏర్పాటు చేస్తే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో జైలుకు పంపుతామని జగన్ వ్యాఖ్యానించటం జగన్ మూర్ఖ వైఖరికి నిదర్శనం అన్నారు. కేంద్రం వైద్య కళాశాల నిర్మాణానికి రూ.8500 కోట్లు నిధులు ఇస్తే జగన్ ఖర్చు చేసింది కేవలం రూ. 1500 కోట్లు మాత్రమేనన్నారు. మిగిలిన నిధులు ఏమయ్యాయో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల పాటు అధికారంలో ఉంటాం అన్న జగన్, మరో 30 సంవత్సరాల పాటు అధికారానికి దూరంగా ఉంటారని మంత్రి అన్నారు.

# సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చు

































ప్రజలు అన్నీ గమనిస్తూ ఉంటారని, తప్పులకు అవకాశం ఇవ్వకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ "పోలీస్ కానిస్టేబుల్ స్థానం పోలీస్ వ్యవస్థకు వెన్నెముక లాంటిది. 9 నెలల శిక్షణను జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ-నిజాయితీతో ప్రజల నమ్మకం పొందే పోలీసులుగా ఎదగాలి" అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారని, ఇదే స్ఫూర్తితో మంచి అధికారిగా గుర్తింపు పొందేలా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం, ప్రజల విశ్వాసం పోలీస్ శాఖకు కీలకమని చెప్పారు. పరిపాలన-పోలీస్ సమన్వయం అవసరమని వివరించారు, ఉద్యోగం సాధించిన వారందరికీ అభినందనలు తెలియచేసారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ఒంగోలు, తూర్పు గోదావరి జిల్లా నుండి సెలెక్ట్ అయిన 193 మంది ట్రైనింగ్ నిమిత్తం కేటాయించారు. వారందరికి శుభాకాంక్షలు తెలియచేసారు.

ట్రైనింగ్ కు వచ్చిన వారిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్స్, పోస్ట్- గ్రాడ్యుయేట్స్, టెక్నికల్ కోర్సులు చేసిన వారు ఉన్నారు. పోలీస్ శాఖ ఇతర అన్ని విభాగాలకన్నా భిన్నమైనది. పోలీస్ శాఖలో గౌరవం, బాధ్యతతో కూడుకున్నది. పోలీస్ శాఖలో ముందుకు సాగాలంటే, ప్రజలకు మనం ఏ విధంగా సేవ చేస్తున్నామన్నది మన పనితీరుపైనే ఆధారపడి ఉంటుంది. ఖాకీ యూనిఫామ్ ధరించడం గర్వంతో పాటు బాధ్యతను కూడా పెంచుతుందన్నారు. సేవా జీవితంలో కష్ట,సుఖాలు తప్పవని, శిక్షణ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశించే విధంగా సమాజానికి ఏమి కావాలో నేర్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఇండోర్, ఔట్‌డోర్ ఏర్పాట్లు చేశామని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో శిక్షణను పూర్తి చేయాలన్నారు. పోలీస్ ఉద్యోగం అనునది అంకితభావంతో మరియు నియమ నిభందనలకు లోబడి పని చేయవలసి ఉన్నది. ఈ బేసిక్ ట్రైనింగ్ నందు నేర్చుకొన్న ప్రతి విషయం మీ ఉద్యోగ విరమణ వరకు ఉపయోగ పడుతుంది.

యూనీఫామ్ ధరించిన ప్రతి ఒక్కరూ నైతిక విలువలు పాటిస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా ఉండవలెన్నారు. క్రమశిక్షణ, సమయపాలన అనునవి మీ యొక్క దైనందిన జీవితం లో భాగంగా ఉండాలని, ఒక వ్యక్తి జీవితంలో పైకి రావాలంటే ఈ రెండు చాలా ముఖ్యమన్నారు. కావున ప్రతి ఒక్కరూ జవాబుదారీతనం, క్రెడిబిలిటీతో ఉండి మీ యొక్క ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా రోల్ మోడల్ గా ప్రవర్తించి పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రిన్సిపాల్ జి ఆర్ రాధిక తన ప్రారంభోపన్యాసంలో ఈ ట్రైనింగ్‌కు 498 మహిళా కానిస్టేబుల్స్‌ను కేటాయించినట్లు తెలిపారు. వీరు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల నుంచి వచ్చినవారు. వీరిలో ఎక్కువమంది డిగ్రీ అర్హత కలిగినవారు, 25-30 ఏళ్ల మధ్య వయస్సు గలవారు, 120 మంది వివాహితులు. అలాగే, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన 193 మగ కానిస్టేబుల్స్ కూడా డీటీసీలో ట్రైనింగ్ ప్రారంభించారు. కెజివి సరిత మాట్లాడుతూ " పోలీస్ అంటే భరోసా, భద్రతకు ప్రతీక. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాలి. శిక్షణను పూర్తిగా వినియోగించుకుని క్రమశిక్షణతో, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి" అని తెలిపారు. డిఎస్పి ట్రైనింగ్ సమయంలో నేర్చుకున్న విషయాలను పంచుకున్నారు. కార్యక్రమంలో అతిథులకు మొమెంటోలు, బొకేలు అందజేశారు. చివరిగా ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ట్రైనింగ్ ప్రారంభోత్సవం పోలీస్ శాఖలో మహిళల బలోపేతానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి లక్ష్మణ్ కుమార్, డిఎస్పీలు, తదితర అతిథులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహాన్ని చూపాలి













మార్కాపురం జిల్లాతో మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయన్నారు. దాంతో పాటు గ్రామాలలోని మౌలిక వసతులు కూడా త్వరితగతిన మెరుగుపడతాయన్నారు. జిల్లా రాకతో మన గ్రామాల రూపురేఖలు మారడం ఖాయమన్నారు. రాబోయే మూడేళ్ళలో ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు వస్తాయన్నారు. గ్రామంలో అనేక ఇబ్బందులున్నాయి. తాను ప్రత్యక్షంగా మీ సమస్యలను చూశానన్నారు. తుమ్మగుంట పంచాయతీకి దాదాపు రూ.20 లక్షల నిధులు అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేయడం జరిగిందన్నారు. కొందరు వైసీపీ నాయకులు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ వారికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గట్టిగా సమాధానమిస్తూ నిధుల విడుదలకు చర్యలు చేపట్టారన్నారు. త్వరలో జరగబోయే గ్రామస్థాయి సర్పంచ్ ఎన్నికల్లో మీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మీ ఊరి అభివృద్ధిని మీరే చూస్తారన్నారు. మీరు నా పై ఇప్పుడు చూపిస్తున్న అభిమానాన్ని రాబోయే ఎన్నికల్లో కూడా చూపించి మన పార్టీ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. తదుపరి క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి స్వయంగా తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కందుల విగ్నేష్‌రెడ్డితో ఫోటోలు దిగేందుకు గ్రామస్థులు, చిన్నారులు, మహిళలు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, శివాలయం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, పొదిలి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, రాజు, గ్రామ యువత ఎం చినబాబు (టోని), ఎం పెదబాబు, తర్కే, శ్రీనివాసరెడ్డి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్ర యువతకు జగన్ క్షమాపణ చెప్పాలి




**ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేసిన జగన్**
**20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి**
**మెగా జాబ్ మేళా సభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు**







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 22)**

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెగా జాబ్ మేళాకు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ రాష్ట్రానికి గొప్ప పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ 13 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని, ఎనిమిది లక్షల కోట్లు ఇప్పటికీ గ్రౌండ్ జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలో 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో యువతకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నాడు జగన్ రెడ్డి యువతను మభ్యపెట్టి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకుండా దగా చేశారు అన్నారు. ఐదేళ్ల పాలనలో జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అందుకే వైసిపికి యువత తగిన విధంగా బుద్ధి చెప్పారని ఆయన ఎద్దేవ చేశారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోగా గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలను ప్రోత్సహించి యువత జీవితాలతో చలగాట మాడారన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు రావడంలేదని నిరత్సాహపడకుండా యువకులు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించి జీవితాల్లో రాణించాలని కోరారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా మెగా జాబ్ మేళాలు నిర్వహించి వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోల న్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఎన్నికల ముందు యువతకిచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ని ఇచ్చి 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం నియామకం చేయడం జరిగిందన్నారు. యువత పట్ల సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కిన మల్లికార్జునరావు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పై తక్షణమే విచారణ చేపట్టి
# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**
**పోలీస్ గ్రీవెన్స్‌కు 89 ఫిర్యాదులు**









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)**

జిల్లా ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం అందించాలనే లక్ష్యంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు పోలీస్ అధికారులతో కలిసి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)'ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల పై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదుల పై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని భాధితులకు న్యాయం అందించాలని, జవాబుదారీతనంతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో ఫిర్యాదులు పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేధింపులు, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చీమకుర్తి సీఐ ప్రసాద్, పామూరు సీఐ శ్రీనివాసరావు, దర్శి సీఐ రామారావు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, పిసిఆర్ ఇన్స్‌పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అంటే గౌరవం, భయం, బాధ్యత అని ప్రజల్లో కలిగించినప్పుడే కానిస్టేబుల్ ఉద్యోగానికి భరోసా

**రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత**
















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)**

పోలీస్ అంటే గౌరవం భయం బాధ్యత అని ప్రజల్లో కలిగించినప్పుడే కానిస్టేబుల్ ఉద్యోగానికి భరోసా ఉంటుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో నూతనముగా ఎంపిక కాబడిన వారికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది నెలల శిక్షణ కాలంలో నేర ప్రవృత్తిపై అనేక మెలకువలు నేర్చుకొని నేరాలను అరికట్టేందుకు ఒక శిక్షకులుగా ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రంలో 61 మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కాక అందులో ప్రకాశం జిల్లాలో 498 మంది మహిళా కానిస్టేబుళ్లు, 200 మంది పురుష కానిస్టేబుల్ లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఎక్కువమంది మహిళలు ఉద్యోగాలకు ఎంపిక కాబడి ఉన్నారని వారు తమ శక్తిని బయటకు తీసి శిక్షణలోని అన్ని కోణాలలో ముందుండాలని ఆకాంక్షించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎప్పటినుంచో ఇస్తున్న స్టైఫండ్ 4000, సరిపోదని భావించి 12 వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. అందువలన 30 సంవత్సరాల మీ సర్వీసులో నేర నియంత్రణలో భాగస్వాములు పోలీస్ స్టేషన్లకు వస్తున్న ఫిర్యాదుదారుల పట్ల గౌరవంతో మెలుగుతూ వారికి భరోసా కల్పిస్తూ మీ ప్రవర్తన ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత విశ్వాసం కటోర దీక్షతో ఈ స్థాయికి వచ్చారని ఈ పట్టుదలతోటే శిక్షణ పూర్తి చేసుకొనీ సాంకేతను అందుపుచ్చుకుంటూ ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాలని అన్నారు. సిడి ఫైల్ తయారు చేయాలంటే సీనియర్ పోలీసు అధికారుల దగ్గరికి వెళ్లి అన్ని మర్యాదలు చేసి తయారు చేయించుకునే స్థితి ఉందని అలా కాకుండా ఇప్పటినుంచి సీడీ ఫైల్ తయారు చేయడంతో పాటుగా పోలీస్ శాఖ లో ఉన్నటువంటి అన్నిటిని శిక్షణ తీసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ నివారించగలిగిందని అందువలన నియంత్రణలో నూతన కానిస్టేబుల్ పరివర్తన చెంది భద్రతలను కాపాడాలని అన్నారు. ఐపీఎస్ అధికారి సరిత కానిస్టేబుల్ శిక్షణా తరగతులకు వచ్చిన వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పిటిసి ప్రిన్సిపాల్ జి రాధిక, మేయర్ గంగాడ సుజాత, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వివి రమణ కుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## జగన్నాధపురం పాఠశాలలో గణిత శాస్త్ర కోవిధుడు రామానుజన్ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 22)**

మండలంలోని జగన్నాధపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలను (జాతీయ గణిత దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు నాయకత్వం వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు జగన్ బాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ప్రపంచ ఒగర్వించదగ్గ ఆవిష్కరణలుచేసినమహనీయుడు రామానుజన్ అని కొనియాడారు. ఎటువంటి అధికారిక శిక్షణ లేకుండానే క్లిష్టమైన సిద్ధాంతాలను, సమీకరణాలను రామానుజన్ సాధించారని వివరించారు. ప్రసిద్ధ సంఖ్య 1729 వెనుక ఉన్న విశిష్టతను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించి, వారిలో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. శ్రీనివాస రామానుజన్ జీవితం, ఆయన సాధించిన అద్భుతమైన విజయాల గురించి లోతైన అవగాహన కల్పిస్తుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు యం అనూష, తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజు ధనురుమాస పూజ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)**

దేవస్థానం వంశ పారంపర్య ధర్మ కర్త జవ్వాజి విజయ భాస్కరరావు గారి ఆధ్వర్యంలో శ్రీ మాన్ కారంపూడి సాయిమోహనాచార్యులు విశేష అభిషేకాలు, శాస్త్రోక్త పూజలతో వైభవంగా జరిగింది. ఈ నాటి పూజ ఉభయ దాతలు స్వర్గీయ కొత్తూరి జనార్ధన శెట్టి జ్ఞాపకార్థం ధర్మపత్ని సుబ్బలక్షమ్మ, వీరి కుమారులు రవికుమార్, చంద్రశేఖర్, శ్రీధర్, కుటుంబ సభ్యుల చే వైభవంగా జరపబడింది. ఈ కార్యక్రమంలో జవ్వాజి సంధ్య, భావన, సుబ్రహ్మణ్యం, సౌజన్య, కృష్ణ వేణి, సుజాత, బుర్రి లక్ష్మీ, ఇన్నమూరి సుబ్బులు, గోసు అరుణ, మంచికంటి లక్ష్మి, లింగమ్మ, గాలేమ్మ, భవనం రామకృష్ణారెడ్డి, నగర సంకీర్తన బృందం, మాదాల రాజ్యలక్ష్మీ, ఇంకా అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఈ రోజు పాసుర పఠనంలో గోదా దేవి, అండాల మాత, శ్రీ మహా విష్ణువు, శ్రీ కృష్ణ భగవానుడు దర్శనం, కైంకర్యములు చేయుటకు అందరూ భౌతిక సుఖ లాలస వీడి సీతలము చలికి ఓర్చుకొని శ్రీ కృష్ణుని సేవించి తరించాలని మనకు సూచించారని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 22)**

మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన సయ్యద్ చాంద్ భాషా (38) జగన్నాధపురం గ్రామంలో ఐదు సంవత్సరాల నుండి పొలం కౌలు తీసుకొని పంట పండించుకుంటున్నారు. గ్రామ విఆర్వో కాశీశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సుమారు తెల్లవారుజామున 4:45 గంటలకు ప్యానల్ బోర్డు స్విచ్ వేస్తుండగా అకస్మాత్తుగా కరెంటు షాక్ తగిలి అక్కడే చనిపోవడం జరిగింది. వాళ్ల తండ్రి సయ్యు చిన్న కాసిం రోడ్డు మీద ఉండి అతని కోసం వేచి చూశాడు. ఎంతకీ రాకపోయే సరికి వెళ్లి చూడగా ప్యానల్ బోర్డు దగ్గర చనిపోయి ఉన్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇతను చాలా పేదవాడు. ప్రభుత్వం ఆదుకొని పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## ప్రతి కుటుంబానికి సురక్షిత త్రాగునీరు అందించడమే లక్ష్యం





బొల్లాపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన హెచ్పి పెట్రోల్ బంకును వారు ప్రారంభించారు. అనంతరం బొల్లాపల్లి మండలం నాయుడుపాలెం గ్రామంలో రూ.36 లక్షలతో నిర్మించబోయే విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జునరావుతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నివాస స్థల పట్టాల కోసం నిరసన




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 22)
పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జై జవాన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాస స్థలము పట్టాల కోసం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జై జవాన్ అసోసియేషన్ అధ్యక్షులు శీలం హరి నారాయణ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ సొసైటీ అధ్యక్షులు చిన్నయ్య మాట్లాడుతూ రిటైర్డ్ అయిన సైనికులకు సైనిక్ కాలనీ ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గవర్నమెంట్ జీవో పాస్ చేసిన ఆ జీవో కు విలువ లేకుండా పట్టించుకోలేదని అన్నారు. మాజీ సైనికులు దేశం కోసం ఎన్నో త్యాగా లు చేసిన గుర్తింపు వారికి ఉంది కానీ పదవి విరమణ పొంది వచ్చిన సైనికులు పలు కష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. చాలీచాలని పెన్షన్తో బతుకు జీవుడా అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గవర్న మెంట్ జీవో ప్రకారం ఇంటి స్థలం కొరకు 175 గజాలు మాజీ సైనికులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జై జవాన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సొసైటీ సహాయ కార్యదర్శి తిరుపతిరెడ్డి, సొసైటీ కార్యదర్శి నారాయణరెడ్డి, బాదుల్లా, కృష్ణయ్య, అడ్వైజర్ తిరుపతయ్య, సొసైటీ ట్రెజరర్ వెంకటేశ్వర్లు, పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి













(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 22)
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత విభాగం వారు విద్యార్థులచే ప్రత్యేకంగా బోధనోపకరణాలను తయారు చేయించి గణిత ప్రదర్శనను ఆకర్షణీయంగా నిర్వహించారు. కృత్యాల ద్వారా సంక్లిష్టమైన గణిత భావనలను సులభంగా నేర్చుకునే పద్ధతులను విద్యార్థులు వారు స్వయంగా తయారు చేసిన ఉపకరణాలతో విశదీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను ఆయన గణితానికి చేసిన సేవలను విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు కే ప్రదీప్ కుమార్, డి వెంకటేశ్వర్‌రెడ్డి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ ప్రసంగిస్తూ ఇలాంటి గణిత ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని, ఊహాశక్తిని పెంపొందింపజేసి సంక్లిష్టమైన గణిత భావనలను సులభంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## చెన్నుపాడు అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 22)
మండలంలోని చెన్నుపాడు అంగనవాడి కేంద్రంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మేరీ శాంత క్లాస్, దేవదూతల వేషధారణలో పలువురుని ఆకట్టుకున్నారు. చిన్నారులు క్రిస్మస్ సందేశాన్ని చాటే కీర్తనలతో సందడి చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి ప్రతీకగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని అంగన్‌వాడీ కార్యకర్తలు వై సత్యవతి, ఎం పోలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)
కార్పొరేట్ల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసిందని, దీనిని యధావిధిగా కొనసాగించాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పుకు నిరసనగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం లోకి వచ్చిన నాటి నుండి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం నిర్దేశం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉందన్నారు. ప్రతి బడ్జెట్ లోను నిధులు కోత విధిస్తూనే ఉందన్నారు. యూపీఏ వన్ ప్రభుత్వ హయాం కాలంలో వామపక్ష పార్టీల డిమాండ్ మేరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తెచ్చింది అన్నారు. పని చూపించలేని పక్షంలో తిండి పెట్టేందుకు చొరవ చూపిందన్నారు. దీని కారణంగా గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు, చిన్న సన్న కారు రైతులు, పేదల జీవితాలలో పెను మార్పులు వచ్చాయన్నారు. వలసలు తగ్గాయి అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. గతంలో మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% ఇస్తే మిగిలిన 90% కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది అన్నారు. అయితే ఆ 10 శాతం కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వలేని స్థితిలో కొన్ని రాష్ట్రాలలో పథకం అమలు నత్త నడకగా నడిచిందన్నారు. వంద రోజుల పని కూడా చూపించలేకపోయారన్నారు. అయితే ఈ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్పులు చేసి 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తుగా డిపాజిట్ చేయాలని పేర్కొనటం, చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకే అని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె



మాబు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలులో నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా దాదాపు రూ.9 లక్షల కోట్లు పనులు జరిగాయన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతంలోని ఎన్ఎస్పి కాలువలు, చెరువులు, రోడ్లు, కుంటలు ఎంతో అభివృద్ధి చెందాయి అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతోకొంత మెరుగైన జీవనాన్ని అనుభవించారన్నారు.వలసలు తగ్గాయి అన్నారు. పనులు లేని సమయాలలో గ్రామీణ ప్రాంతంలోని చిన్న సన్నకారులు రైతులు ఉపాధి హామీ పనులకు వెళ్లేవారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులు కూలీలకు మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. రైతులపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వం రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధరణి ఇచ్చి వారి ఆత్మహత్యలను నివారించాలని సూచించారు. ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం వెనుక రాజకీయ కుట్ర ఉందన్నారు. స్వతంత్ర పోరాటంలో ఎటువంటి చరిత్ర లేని బిజెపి దానిని ప్రజలు మరిచిపోయేలా చేసేందుకే గాంధీ పేరును తొలగించిందని విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ గాంధీని చంపిన గాడ్సే వారసులని ప్రజలందరికీ తెలుసు అన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. రాష్ట్రాల హక్కులను కొల్లగొడుతుంది అన్నారు. ఉపాధి హామీ చట్టంలో గ్రామీణ ప్రాంతంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఏ ఏ పనులు చేపట్టాలో, ఎక్కడ చేపట్టాలో, కూలీల వివరాలు, ఆడిట్ నిర్వహించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండేది అన్నారు. కానీ నేడు మారిన స్కీం ప్రకారం మొత్తం హక్కులు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయన్నారు. కూలీల నుండి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు స్కీంకు రాముడు పేరు పెట్టటం దుర్మార్గమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో కేంద్రం తీసుకువచ్చిన మార్పులు కారణంగా రైతు కూలీలు మరింత దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తారన్నారు. రైతులు, కూలీలు ఐక్యంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీ రామ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, కొత్తకోట వెంకటేశ్వర్లు, నల్లూరి మురళి, ఎం విజయ, ఆర్ లక్ష్మి, ఆర్ కరుణానిధి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జిపి రామారావు, దాసరి అంజయ్య, జూపల్లి కోటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శులు టీ ప్రభాకర్, మొత్తం అంజయ్య, ఎం ఏ సలార్, బాలాజీ రెడ్డి, కట్ట ఆంజనేయులు, సిపిఎం నాయకులు జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, పమిడి వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎస్ లలిత కుమారి, పిడిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం బాపట్ల జిల్లా అభివృద్ధికి కీలకం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)
పర్యాటక రంగం బాపట్ల జిల్లా అభివృద్ధికి కీలకం కానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తన పరిధిలో ఉన్న వాటికి కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. పర్యాటక రంగం సంరక్షణ, స్వచ్ఛత చాలా ప్రాముఖ్యమని కలెక్టర్ చెప్పారు. అధికారులందరూ సమష్టిగా పనిచేస్తేనే జిల్లా అభివృద్ధిపై మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్యలంకలో అభివృద్ధి పనులు ఇప్పుడే మొదలయ్యాయన్నారు. భూమి కేటాయింపుపై



సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. బీచ్ ల వద్ద ప్రతి సోమవారం పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్ జరగాలన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై విచారణ, తనిఖీ జరగాలన్నారు. వ్యక్తి శాఖలో 150 పెండింగ్లో ఉండగా, వివిధ శాఖల్లో పెండింగ్ అర్జీలను పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. అలాగే మండల స్థాయిలో అద్దంకి మండలంలో 760 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. అన్ని అర్జీలను చిత్తశుద్ధితో తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి 3,600 ఇ-ఫైల్స్ చేశారని అభినందించారు. ఐదు శాఖల జిల్లా అధికారులు ఇంతవరకు ఇ-ఫైల్స్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి కార్యాలయం నుంచి ఇ-ఫైల్స్ విధానాలనే దస్త్రాలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





## పేకాట శిబిరం పై దాడి - ఆరుగురు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 22)
చీమకుర్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమాచారం మేరకు సీఐ ప్రసాద్ చీమకుర్తిలోని కె3కె సినిమా హాలు వెనుక ఉన్న పాడుబడ్డ గదులలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.63,200ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో సీఐతో పాటు పలువురు కానిస్టేబుల్‌లు ఉన్నారు.

## పొన్నలూరు మండలంలో అక్రమ మద్యం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 22)
పొన్నలూరు మండలంలోని ముప్పాళ్ళ వెంకుపాలెం గ్రామాలలో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న సమాచారం మేరకు పొన్నలూరు ఎస్ఐ కె అనుక్ వారి సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను వారి వద్ద నుండి 66 మద్యం సీసాలను స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు. వారి పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పేదల వైద్యానికి భరోసా సీఎం సహాయానిధి -చీఫ్ విప్ జీవీ

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎంపీ లావు, చీఫ్ విప్ జీవి

### ప్రతి ఒక్కరికి రూ.25 లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తున్న సీఎం చంద్రబాబు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 22)
పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం చీఫ్ విప్ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. వినుకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు మొత్తం 1334 మంది లబ్ధిదారులకు 9.15 కోట్లు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కులు అందజేయటం జరిగిందన్నారు. ఈరోజు ఆరుగురికి అత్యవసర వైద్యం నిమిత్తం ఎల్ఓసిలు ఇవ్వడం, 42 మందికి 28.30 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేయటం సంతోషకరమన్నారు. పేదలకు కార్పోరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తగిన ఆలోచనలు చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి 25 లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పించనున్నారని వివరించారు. 2019-24 వరకు రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి సంక్షేమ వైపు పరుగులు తీస్తుంటే జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు అసత్య ఆరోపణ చేయటం అర్థరహితమన్నారు. మెడికల్ కాలేజీల కొనసాగింపులో కోటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. కర్ణాటక రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ తదిత రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలు పీ.పీ. పీ పద్ధతిలో కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. రాజకీయ స్వార్థం కోసం వైసిపి నిరాధారణమైన విమర్శలు తగవన్నారు. 2019-24 వరకు అసమర్థ పాలన సాగించడం వలన వైసీపీకి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఆర్ఎస్ అర్జీలు గడువులోగా నాణ్యతతో పరిష్కరించేలా పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)

పీజీ ఆర్ఎస్ అర్జీలు గడువులోగా నాణ్యతతో పరిష్కరించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బందితో స్థానిక న్యూ విసి హాల్‌లో కలెక్టర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలు సచివాలయాలు, మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి వెళ్లేలా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. వంద సేవలు మాత్రమే ప్రస్తుతం అందుతున్నాయని, మరిన్ని సేవలు అందుబాటులో ఉన్న విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందు కొరకు ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పీజీఆర్ఎస్ అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి, విచారించాలన్నారు. ప్రజలకు మేలు జరగడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ఆ దిశగా కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి పట్టా భూములను తొలగించేందుకు సచివాలయాలలో ప్రత్యేకంగా అర్జీలు నమోదు చేయించాలన్నారు. ఐ-జి ఓ టి, ఈ శ్రమ పోర్టల్ నమోదు కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించడానికి అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎప్పటికప్పుడు వివరాలు పంపాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతున్న విషయాలపై రైతులు, ప్రజలకు వివరాలు తెలియపర్చాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, మెప్మా పిడి ఆనందసత్యపాల్, సిపిఓ షాలేము రాజు, కార్మిక శాఖ అధికారి వెంకట శివప్రసాద్, పౌర సరఫరాల సమస్త మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం కోసం ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని సౌకర్యాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, విద్యా ప్రతిభను పెంపొందించేందుకు ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని కళాశాల జిఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులకు క్రీడా సౌకర్యాల కల్పనలో భాగంగా క్రికెట్ పిచ్, క్రికెట్ నెట్ ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన క్రీడా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఇప్పటికీ కళాశాల విద్యార్థులకు సరి అయిన ప్లే గ్రౌండ్ లేకపోవడంతో వారి మానసిక, శారీరక ఉల్లాసానికి నష్టం వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ తోడ్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు వేగవంతం చేయాలి





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో నిర్వహించే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ శక్తి అభియాన్ - వర్షపు నీటిని ఒడిసి పట్టు పనుల సంబంధించి నిజాంపట్నం మండలంలో పనులు తక్కువగా చేయుటకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. జల్ సంచార్ జెన్ భాగీరథి పనులకు సంబంధించి పిట్లవానిపాలెం మండలంలో 36 పనులకు గాను 17 పనులు పూర్తి అయినాయని 19 పనులు పూర్తి చేయవలసి ఉందని, పూర్తిచేసిన పనులకు సంబంధించి జెజ్జేబీ పోర్టల్ లో ఫోటోలు నమోదు చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. స్వచ్ఛ ఆంధ్ర విజన్ 2047 సంబంధించి కెపిఐల పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల పురోగతిపై ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తానని, పనుల పురోగతి ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ క్రింద జిల్లాలోని 12 మండలాలలో 12 నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినప్పటికీ 9 భవనాలను మాత్రమే గ్రౌండ్ చేయుటకు గల కారణాలపై ఆయన ఆరా తీశారు. మిగిలిన 3 పనులను ఏడు రోజుల్లో ప్రారంభించాలని ఆయన అన్నారు. వ్యక్తిగత కంపోస్ట్ గుంతల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో గల రామాపురం, సూర్యలంక, ఓడరేవు, పొట్ల సుబ్బయ్య పాలెం బీచ్ల వద్ద గల నివాస ప్రాంతాలలో కంపోస్ట్ గుంతలు, వ్యక్తిగత సోక్ పిట్స్, ఐ హెచ్ హెచ్, బీటీ రోడ్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆయన అధికారులు సూచించారు. కెనాల్ ప్లాంటేషన్‌లో కొబ్బరి చెట్లను నాటాలని వాటి వలన కెనాల్ అందంగా, సుందరీకరణగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, వీక్షణ సమావేశం ద్వారా హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు, అన్ని మండల ఏపీవోలు, హౌసింగ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే ముస్తాబు కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, మంచిగా చదువుకోవాలనే ఉద్దేశంతో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన "ముస్తాబు" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం డీకే పాలెం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు అనారోగ్యానికి దూరంగా ఉండాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఏకరూపు దుస్తులు శుభ్రంగా తొడగటానికి, చేతులు శుభ్రంగా కడగటానికే దోహదపడుతుందన్నారు. మన్యం జిల్లాలోని మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులు తరుచూ రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ఇందు కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవాడటానికి ఉపాధ్యాయులు, నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు కృషి చేయాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో 95% అనారోగ్యాన్ని నివారించగలమని వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యక్తిగత ఆత్మస్థైర్యం పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా ముస్తాబుతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. పాఠశాలలు, ఇళ్లలోను విద్యార్థులు ఇలానే ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు అనారోగ్యంతో బాధపడరాదని నూతనంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాస్, ఆర్‌డిఓ పి గ్లోరియా, ఎంఈఓ లు డి శ్రీనివాస్ డి ప్రసాద్ రావు, తహసిల్దార్ షాలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## క్విస్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

### శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులు

### వివిధ పోటీలు నిర్వహణ, విద్యార్థులకు బహుమతుల ప్రదానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి తెలియజేశారు. కళాశాలలోని సెమినార్ హాల్ లో బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్ మెంట్ హెచ్ వోడీ డాక్టర్ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యి. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస రామానుజన్ గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. రామానుజన్ లాగానే రిసెర్చ్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం మ్యాథ్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మ్యాథ్స్ డిపార్ట్ మెంట్ కి చెందిన ఉపాధ్యాయులు, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

**క్విస్ స్కూల్ లో ప్రత్యేక ప్రదర్శన...** గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు కర్నూలు రోడ్డులోని క్విస్ హైస్కూల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రోజువారి జీవితంలో మ్యాథ్స్ కి ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నాటకం అందరినీ ఆకట్టుకుంది. గణిత పాటకు విద్యార్థినుల నృత్యం అలరించింది. మ్యాథ్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాజెక్ట్ ఎక్స్ పో అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు దాదాపు 100 ప్రాజెక్ట్ లు చేసి ప్రదర్శించారు. వాటిలో ఉత్తమ ప్రాజెక్ట్ లు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమలేశ్వరి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## ఉషోదయ వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

క్రిస్టమస్ పండగ సందర్భంగా ఒంగోలు లోని బలరాం కాలనీ లో ఉన్న ఉషోదయ వృద్ధాశ్రమంలో సోమవారం టీడీపీ నాయకులు చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ పాల్గొని పంపిణి చేశారు. మాట్లాడుతూ ఏ అసరా లేని ఆశ్రమంలో ఉంటున్న మహిళలకి మా వంతు సహాయంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ ఖాన్, సన్నమూరి రమణమ్మ, కోటపూరి చిరంజీవి, దుగ్గిపోగు కళ్యాణ్ చక్రవర్తి, మాగులూరి దావీదు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నిండు జీవితానికి రెండు చుక్కలు






(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, డిసెంబర్ 22)

డిసెంబర్ 21 ప్రారంభమైన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కూడా పోలియో చుక్కల పంపిణీ కొనసాగింది. అందులో భాగంగా సోమవారం కనిగిరి బస్టాండ్ లో పోలియో చుక్కలు వేయించుకోలేనటువంటి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులు, ఎన్‌జిఓ ప్రతినిధులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో రహిత భారతదేశం నిర్మించడమే మన అందరి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ వెంకట ఫణి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎంవి విజయ భాస్కర్, జిఎన్ఎంజి కరుణ, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ఆశా కార్యకర్త మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 22)

వాసవి స్కుల్ లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం పట్టణంలో వాసవి విద్యానికేతన్ నందు జాతీయ గచిత దినోత్యం ఒక పండగలాగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె రంగరాయ, రంజిత్, ఇంచార్జులు, ఉపాధాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యకమంలో గణతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి కె రంగయ్య మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే మెలకువలు, జ్ఞార్మాని, పెంపొందించుకోవాలంటే గణితం నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. ఈ మన పాఠకాంలో శ్రీనివాస రామానుజనే గొప్ప భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు, స్పచమైన గణితంలో అధకారక శిక్షణ లేక పోయినా విశ్లేష సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు వంటి విభాగాలలో అభ్యుతమైన కృషి చేశారన్నారు. హార్డీలో అనుబంధం ఉంది, ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త, హార్టలో కలిసి పని చేసారని వివరించారు. అలాగే సినియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు అరు గణితం గొప్పదనం తెలియాలి. "రామానుజనేగి "1729" అనే పేర్లు కూడి ఉంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూ సమస్య పరిష్కరం కోసం జిల్లా కలెక్టరేట్‌లో జిఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా కొత్తగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)

22 ఏ భూ సమస్యల పరిష్కరం కోసం జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 22 ఏ భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ, వార్డు సచివాలయం సర్వీసెస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, 22ఏ భూ సమస్యలు పరిష్కరం చేయాలని అర్జీలు తీసుకొని అర్జీదారులు జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్‌కు వస్తుంటారని, 22ఏ భూ సమస్యల తొలగించుటకు ముందుగా గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్న విషయం అర్జీదారులకు తెలియక వస్తుంటారని అలాంటి వారి కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు 22 భూ సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా 22 ఏ భూ సమస్యల పరిష్కరించుకోవచ్చునని దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆహార పదార్థాలలో కల్తీలు ఉంటే ప్రజల ఆరోగ్యానికి హానికరం

### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 22)

ఆహార పదార్థాలలో కల్తీలు ఉంటే ప్రజల ఆరోగ్యానికి హానికరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వినియోగదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆహార భద్రత నాణ్యతశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ లో విడుదల చేశారు. నాణ్యంగా సురక్షితమైన ఆహార పదార్థాలతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఆహార పదార్థాలలో కల్తీలు అధికంగా వస్తున్నందున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార పదార్థాల ఉత్పత్తులను ప్రజలు పరిశీలించాలన్నారు. రంగులు వినియోగించే ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి హానికరమన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఆహార భద్రతపై అవగాహన పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఎస్ ఓ జమీర్ బాషా, ఆహార భద్రత తనిఖీ అధికారి ప్రణీత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 22)

పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలిత శ్రీనివాస రామానుజన్‌కి నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వోరే రాధాకృష్ణ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను, వారు గణిత శాస్త్రానికి చేసిన సేవలను, నిజ జీవితంలో గణిత పాత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీరాముల రమణయ్య గణిత గొప్పతనాన్ని తెలియజేసి, పాఠశాల ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి,విద్యార్థులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వక్తృత్వ,వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గణిత ప్రదర్శన వంటివి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణిత ఉపాధ్యాయులు ఆదినారాయణ, షరీఫ్‌లు పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 268 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొళాయి పన్నుల గురించి సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ సోమవారం ఉదయం కొళాయి పన్నుల కలెక్షన్స్ గురించి ఇంజనీరింగ్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు, అమెనిటీ సెక్రటరీలతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కమీషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొళాయి పన్నులు వసూలలో ఒంగోలు నగర పాలక సంస్థ చివరి స్థానంలో ఉంది అని, ప్రతి వారం కూడా పన్ను వసూళ్ల గురించి ప్రత్యేక దృష్టి వహించి రివ్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. కొళాయి పన్నుల వసూళ్లకు సంబంధించి, నగరపాలక సంస్థకి ఇంకా సుమారు 8 కోట్ల 50 లక్షల రూపాయిలు రావాల్సి ఉందని, ఇందులో అరియర్స్ ఒక్కటే సుమారు 7 కోట్ల రూపాయిలు వసూలు చేయాల్సి ఉంది అని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే బకాయిదారులకు నోటీసులు అందించటం జరిగింది కనుక, ఇప్పటివరకు కొళాయి పన్నుబకాయి ఉన్న కనెక్షన్లను తొలగించాల్సిందిగా కమీషనర్ ఆదేశాలు ఇవ్వటం జరిగింది. కనుక ఈ వారం కొళాయి పన్నుల వసూళ్ల కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కొళాయి పన్నుల వసూళ్లను పెరిగేలా చూడాలి ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రత్యేక డ్రైవ్ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక టీమ్స్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటి ప్రకారం ప్రతి రోజు సాయంత్రం తప్పకుండా ఈ కొళాయి పన్ను వసూళ్ల పురోగతి గురించి నగరపాలక సంస్థ కార్యాలయం నందు రివ్యూ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలానే ఆస్తి పన్ను వసూళ్లలో కూడా ఒంగోలు నగర పాలక సంస్థ వెనుకబడి ఉందన్నారు. ఆస్తి పన్ను వసూళ్ళని ఈ క్వార్టర్ రివ్యూలో ఇంకను రూ.50 లక్షల రూపాయలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి ఒక్క అడ్మిన్ సెక్రటరీ తప్పకుండా కీ రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలి అని, ఈ నెల ఆఖరులో ప్రతి ఒక్క అడ్మిన్ యొక్క కీ రిజిస్టర్ ను తనిఖీ చేయడం జరుగుతోందని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ ఆఫీసర్ విజయ భాస్కర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి, శ్రీనివాసరావు, నిరూప్, కళ్యాణి, నరేంద్ర, అంజిరెడ్డి, టాప్ ఇన్స్పెక్టర్ నరసింహరావు, ఫిట్టర్లు, అన్ని సచివాలయాల అడ్మిన్స్, అమెనిటి సెక్రటరీలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలు పై స్టీరింగ్ కమిటీ సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో నందు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించిన జిల్లా మోనిటరింగ్, స్టీరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నూరు శాతం అమలు జరగడానికి జిల్లా అధికారులు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించడానికి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని సివి రేణుక ప్రజెంటేషన్ జిల్లాలో జరుగుతున్నటువంటి మధ్యాహ్న భోజన పథక అమలు తీరుని మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు చేయవలసిన కృషిని వివరించారు. ఇతర ఉన్నత శాఖ అధికారులు తమ శాఖల పనితీరును పర్యవేక్షించే క్రమంలో విద్యాశాఖలోని పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం పై కూడా ఆయా మండలాల్లో డివిజన్లో సమీక్ష చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్నటువంటి శిక్షణా తరగతులను మరియు వంట పద్ధతులను పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత పైన నిర్వహిస్తున్నందుకు వారి కృషిని అభినందించారు. అంతేకాకుండా పొదుపు సంఘాల గ్రూపులకు, ఆశా కార్యకర్తలకు, విద్యాశాఖలో ఉన్నటువంటి అధ్యాపకులకు పోషకాహారం ప్రాముఖ్యత మరియు మధ్యాహ్న భోజనం గురించి శిక్షణ తరగతులను నిర్వహించాలని విజయవహిని చారిటబుల్ ఫౌండేషన్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ టీ రంగారావు, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, జిల్లా విద్యాశాఖ అదనపు సంచాలకులు పివి వరప్రసాద్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు అందరూ పాల్గొన్నారు.







## యోగాంధ్ర పై జగన్ విమర్శలు తగవు

### చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 22)

ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం పై వైసీపీ నేత జగన్‌రెడ్డి చేసిన విమర్శలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తీవ్రంగా ఖండించారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామంలో జల జీవన్ మిషన్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తన విలాసానికి వైజాగ్‌లో రుషికొండకు రూ.500 కోట్ల ప్రజాధనాన్ని అప్పనంగా ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి గిన్నిస్ బుక్ చరిత్రకెక్కిన యోగాంధ్ర గురించి విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే యోగ చేయటం, ప్రజలు ఆరోగ్యంగా ఉండటం జగన్ కి ఇష్టం లేదేమోనని వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంటే ఓర్వలేక జగన్ అసత్య ప్రచారాలు చేయటం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు వస్తే కనీసం నాలుగు కాలేజీలు కూడా పూర్తి చేయలేని అసమర్థులు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. 104, 108 వ్యవస్థను నాడు పిపిపి పద్ధతిలోనే కొనసాగించారని, మెడికల్ కాలేజీలు కూడా అదే పద్ధతిలో కొనసాగితే జగన్ ఓర్వ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు పరిశ్రమలు తెస్తుంటే జీర్ణించుకోలేని జగన్ కేసులు పెడతామంటూ పారిశ్రామికవేత్తలను బెదిరించడం అత్యంత దుర్మార్గమన్నారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు అసత్య ప్రచారాలతో విషం చెమటన్ని ప్రజలు హర్షించరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రక్షణ చట్టం అమలు కోరుతూ ఫిబ్రవరి 15న బీసీల మహాసదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 22)

ఎన్నికల సందర్భముగా హామీ ఇచ్చిన బీసీ రక్షణ చట్టం కూటమి ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెల 15వ తేదీ నాడు ఒంగోలు అంబేద్కర్ భవనం నందు బీసీలు మహాసదస్సు ఏర్పాటు చేస్తున్నట్లుగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి రావటానికి కూటమి నాయకులు ఎన్నికల ప్రచార సందర్భంగా అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం అమలు పరుస్తామని, 50 సంవత్సరాలకి వృద్ధాప్య పెన్షన్లు ఇస్తామని బీసీలకు ఆశలు చూపించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పట్టించుకోకుండా ఆలయాపన చేయటం ఏమిటని ప్రశ్నించారు. నూటికి 50 శాతంగా ఉన్న బీసీలకు ఆశలు చూపించి అత్యధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బీసీలకు ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా ఉన్నందుకు నిరసనగా ప్రభుత్వం బీసీలకు చేస్తున్న, చేసిన అన్యాయం పై రాష్ట్ర స్థాయిలో సదస్సు ఏర్పాటు చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన ఓ ప్రకటనలో హెచ్చరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఉపాధి జీవనాన్ని దెబ్బ తీసే కుట్రలు మానుకోండి

## నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 22)

గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పించుటకు ఆనాడు వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని దానిని తుంగలో తొక్కి పేద ప్రజల ఉపాధి జీవనాన్ని దెబ్బ తీసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆ కుట్రలు మానుకోవాలని లేనిపక్షంలో మళ్లీ పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మారుస్తూ పేద ప్రజల ఉపాధికి భంగం కలిగేలా జీవోను ప్రవేశపెట్టిందని దానిని వెనక్కి తీసుకోవాలని జాతీయ సమితి పిలుపులో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయ వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి గౌస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నాంచార్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద వర్గాలు, కార్మికులు, రైతులు, రైతు కూలీలను సర్వనాశనం చేసేందుకు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం ప్రజా వ్యతిరేక చట్టాలు అమలు చేస్తుందని, అలాంటి సమయంలో వామపక్షాలు గళమెత్తి పేదలు, కార్మికులు, రైతులు, కూలీల పక్షాన నిలబడి అన్యాయం జరగకుండా వారికి అండగా నిలబడతామని ఆయన అన్నారు. ప్రాంతీయ పార్టీలు పేద ప్రజలు, రైతుల పక్షాన ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న వైసిపి పార్టీ నేతలు ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పగలరు అని, సమాధానం వారి వద్ద ఉందా అని ప్రశ్నించారు. వారి రాజకీయ భవిష్యత్తును మెరుగుపరుచుకునేందుకు అధికారం కోసం ప్రాంతీయ పార్టీలు పోటీపడుతూ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలను చేస్తారే తప్ప ప్రజల సమస్యలు పాలక పక్షాలకు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మతం అజెండా ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతాలు అమలు చేయటమే బిజెపి లక్ష్యమని అలాంటి కుట్రలు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఈ సమాజంలో అందరిపై ఉందని అన్నారు. లేని పక్షంలో ఈ దేశాన్ని మతోన్మాద దేశంగా బిజెపి ముందుకు తీసుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మేధావులు వివిధ ఇతర రాజకీయ పార్టీలు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వ కుట్రలు అడ్డుకోకపోతే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఇలాంటి ఉపాధి హామీ చట్టాలు ఎన్నో నాశనం చేసే అవకాశాలు ఉన్నాయని అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనంద మోహన్, నత్త రామారావు, ఉప్పుటూరి మాధవరావు, దుర్గా ప్రసాద్, ఆదినారాయణ, కోటేశ్వరరావు, నరసయ్య, సిపిఎం నాయకులు మున్వర్ సుల్తానా, మాలకొండ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

---

## పొదిలమ్మ వీధిలో వెలుగులు నింపిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 22)

గడిచిన 30 ఏళ్ళుగా ఆ వీధిలోని కుటుంబాలు చీకట్లో మగ్గిపోతున్నారు. ఎన్ని పార్టీలు మారినా, ఎంత మంది అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు అను నిత్యం ఆ ప్రాంతంలో తిరుగుతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. అయితే ఆ వీధిలోని ప్రజల సమస్యలను ఆ ప్రాంత నాయకుల ద్వారా తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువనేత కందుల విగ్నేష్‌రెడ్డికి తెలియజేశారు. సమస్య తెలుసుకున్న వెంటనే అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే తక్షణమే ఆ ప్రాంతంలో చీకట్లు పోయి వెలుగులు నింపాలని ఆదేశించారు. అంతే వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు రంగంలోకి దిగారు. 30 ఏళ్ళుగా పట్టణంలోని 13వ వార్డు బెస్తపాలెం-పొదిలమ్మ నగర్ వీధిలో నాలుగు రోజుల వ్యవధిలో వెలుగులు నిండాయి. ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యుత్‌శాఖ అధికారులు హుటాహుటిన ఆ వీధిలో నివసిస్తున్న సుమారు 30 కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లు లాగారు. దీంతో ఆ ప్రాంత ప్రజలంతా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యువ నాయకుడు ఆయన కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డికి, ఆ ప్రాంత టిడిపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జివిఎస్ఎం డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 22)

మండల కేంద్రమైన ఉలవపాడు జివియస్‌యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సి మాణిక్యరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మి సుధారాణి శ్రీనివాన్ సేవలను కొనియాడారు. జి శివకుమార్ కూడా రామానుజన్ గణితంలో చేసిన గొప్ప ఆవిష్కరణాలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## క్రీస్తు జన్మదినం లోకానికి వెలుగును తీసుకువచ్చింది

### క్రిస్మస్ క్యాండిల్ వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు
### క్రిస్మస్ కేక్ కట్ చేసి నియోజకవర్గ క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు
### సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 22)

ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదినం లోకానికి వెలుగును తీసుకువచ్చిందని ఆయన జన్మదినం జరుపుకోవటం ప్రపంచ మానవాళికి మహోదయమైన రోజు అని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక పామూరు రోడ్ లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ క్రీస్తు జన్మించడం వల్ల ప్రపంచానికి వెలుగు వచ్చినదని ఆయన బోధనలు ఆచరణీయమని శాంతి, దయ,కరుణ,ప్రేమ కలిగి తోటి వారి పట్ల మసలుకోవాలని క్రీస్తు జీవిత సందేశం ద్వారా అందించారు అని అన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉండి ఈ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పరిపాలన అందించినప్పుడు పేద ప్రజలకు నిస్వార్ధ సేవ అందిస్తున్న పాస్టర్లను గుర్తించి గౌరవవేతనం అందించారని అన్నారు. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర అధ్యక్షత వహించి మాట్లాడుతూ క్రీస్తు జన్మించిన మాసంలోని జగనన్న జన్మదినోత్సవం రావటం మనందరం జరుపుకోవడం ఆనందదాయకమైన విషయమని అన్నారు. ముందుగా రెవరెండ్ జాకబ్ క్రీస్తు జన్మదిన సందేశమును అందించారు. పాస్టర్ కుడుముల మహేష్ క్రీస్తు జన్మదిన పాటలను శ్రావ్యంగా ఆలపించి క్యాండిలైట్ సర్వీస్ ను నిర్వహించారు. రెవరెండ్ వర్ల మహేంద్ర ప్రార్థన చేసి ఆశీర్వాదం అందించారు. దైవ సేవకులు మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పై నిండుగా మెండుగా కుమ్మరింపబడాలని భవిష్యత్తులో ఈ నియోజకవర్గానికి మెరుగైన ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వెలుగును తెచ్చిన సంకేతంగా క్యాండిల్స్ వెలిగించి ఒకరితో ఒకరు వెలుగులు పంచుకొని ప్రేమాభిమానాలను చాటుకున్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవ సోదరులందరూ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రేమ విందులో పాలుపంచుకున్నారు. ఈ సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ,క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు జంగిలి ఇశ్రాయేలు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ రహీం, పార్టీ నాయకులు తోకల కొండయ్య, గేరా మనోహర్, గణేశంగంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, డాక్టర్ బద్దిపూడి జయరావు, రావుల కొల్లు బ్రహ్మానందం, వల్లూరి కోటేశ్వరరావు, నల్లమోతు చంద్రమౌళి, ఉప్పుటూరి నాగేశ్వరరావు, జంగిలి సుబ్బారావు, ఆలూరి సుందర్రావు, గడ్డం విజయ్ కుమార్, ఉచ్చులూరి రమేష్, ఆలూరి కోటేశ్వరరావు, జంగిలి ప్రభుదేవా, షేక్ హమీదు, ముప్పవరపు కోటేశ్వరరావు, తలారి జకరయ్య, గడ్డం ఏసోబు, ఉచ్చులూరి రాము, ఓరుపల్లి సుభాష్, గౌడపేరు ఫ్రాన్సిస్, మునిబాబు, సూరపోగు యోబు, వంకాయలపాటి సలోమాన్, బోగిశెట్టి దత్తాత్రేయ, షేక్ సుల్తాన్, తుళ్లూరి ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి, తదితరులు పాల్గొన్నారు.

---

## బిఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 22)

కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థులు గణితం పట్ల భయం వీడి, ఇష్టంతో నేర్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని సూచించారు. గణితం కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని, అది మన దైనందిన జీవితంలో ఒక భాగమని ఆయన తెలిపారు. సంస్థ డైరెక్టర్ జి బాల భాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే గణిత సూత్రాలపై పట్టు సాధించాలని కోరారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత నమూనాలు, ఫజిల్స్, మ్యాథ్స్ యాక్టివిటీలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రయోగాలలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





---

## నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 22)

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో చేపట్టిన రూ.200 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల గురించి లోకేష్‌కి నాగేశ్వరరావు వివరించారు. కందుకూరు పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుండడం పట్ల నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు. రాబోయే మూడేళ్లలో కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధంచేసి తనకు ఇవ్వాలని లోకేష్ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రతి పనిని తప్పక పూర్తిచేసేలా, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుమారులు అవినాష్, సందీప్ చదువులు, వారి భవిష్యత్తు ప్రణాళికల గురించి లోకేష్ ఎంతో ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. వారితో విలువైన విషయాలను పంచుకోవడమే కాకుండా, నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలని లోకేష్ సూచించారు.

## జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సోమవారం ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఇవిఎం) గోదాములను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకాశం జిల్లా కు సంబందించిన ఒంగోలు, సంతనూతలపాడు, కొండేపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, మొత్తం 8 నియోజకవర్గాలకు సంబందించిన ఈవీఎంలు, వివి ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్‌లను అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు డిఆర్ఓ చిన ఓబులేసు, చీరాల ఆర్‌డిఓ చంద్రశేఖర్ నాయుడు, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాస రావు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుండి కోనేటి వెంకటరావు, బీజేపీ తరపున సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్ కె రసూల్, ఎనిమిది నియోజకవర్గాల డిటిలు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 22)

ప్రేమ, సమభావం, నిన్నువలే నీ పొరుగు వారిని ప్రేమించాలన్న ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మంత్రితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి రాజాబాబు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మతాల విశ్వాసాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాస్టర్లకు గౌరవ వేతనాన్ని ఇస్తున్నట్లు చెప్పారు. ఎంపీ



మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబర్ 24వ తేదీ ఒంగోలు జేయంబి చర్చిలో జరిగే క్యాండిల్ లైట్స్ వేడుకల్లో క్రమం తప్పకుండా తాను పాల్గొంటున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రేమ, దయ, క్షమ అనేవి యేసుక్రీస్తు చూపిన మార్గాలని చెప్పారు. చిన్నప్పుడు తాను కూడా మిషనరీ స్కూల్లోనే చదువుకున్నానని తెలిపారు. క్రీస్తు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మేయర్, డిఆర్ఓ మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు క్యాండిల్స్ వెలిగించి, కేకు కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పార్థసారథి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, శ్రీధర్‌రెడ్డి, ఇతర అధికారులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

---

## ఎల్ఐసిని కాపాడుకునేందుకు ఐక్యంగా పనిచేయాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 22)

ఎల్ఐసి ను కాపాడుకునేందుకు ఐక్యంగా కృషి చేయాలని ఏఓఐ (సిఐటియు అనుభందం)జోనల్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య అన్నారు. సోమవారం ఎల్ఐసి ఏఓఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కనిగిరి శాటిలైట్ కార్యాలయం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట జెండాను నెల్లూరు డివిజన్ కమిటీ సభ్యులు కైపు వెంకటేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం కొండయ్య మాట్లాడుతూ ఏజెంట్ ల తో పాటు సంస్థ ఉద్యోగస్తులు అందరం కలిసి ఐక్యంగా పనిచేసే కార్పొరేషన్ ను బలోపేతం చేసేందుకు, కాపాడుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎల్ఐసి లో మార్పులకు వ్యతిరేకంగా ఏఓఐ పోరాడుతుందన్నారు. జీఎస్టీ రద్దు చేయ డంలో భీమా సుగం ను నిలుపుదల చేయడంలో ఏఓఐ పోరాటం చేసి విజయం సాధించింది అన్నారు. 144 సమస్యలపై పోరాడి విజయం సాధించిన ఘనత కూడా ఏఓఐ కే దక్కిందన్నారు. డిఓల యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్షులు సిఎల్ కె ప్రసాద్, డిఓలు, వర్ధన్‌రెడ్డి, పి కొండలరావు, పాండురంగారెడ్డి, సంఘీభావం తెలిపారు. ఈ ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో అనూక్, సిహెచ్‌వి నారాయణ, గజ్జల కోటిరెడ్డి, సునీల్, ఎస్‌వి అంకయ్య, మద్దాల ఆంజనేయులు, కే సూర్యనారాయణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి

### ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా




(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 22)

యువత ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి కోరారు. యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి సూచనల మేరకు తెలుగుయవత పట్టణ అధ్యక్షుడు షేక్ కాలేషా ఆధ్వర్యంలో సోమవారం పొదిలి పట్టణంలోని హైదరాబాద్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ యువత పార్టీ కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. రాబోయే రోజులు మనవేనన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినందుకు యువత ప్రజల్లోకి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేసిన పోరాటాన్ని, చేస్తున్న మంచి, అభివృద్ధి కార్యక్రమాలు, తెలుగుదేశం పార్టీ చేపడతున్న పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. యువత రాజకీయాల్లో ముందుండాలని ఓ వైపు యువ నేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెబుతున్నారన్నారు. సోషల్ మీడియాలో కూడా మనం అనుక్షణం వేగంగా ఉండాలన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను సాక్షాలతో తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, పట్టణ తెలుగుయువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, బొడ్డు సుబ్బయ్య, రాజు, మహమ్మద్, కాటూరి హనుమంతరావు, రబ్బాని, ఖాదర్, ఇతర తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు ఘనసత్కారం



(షణ్ముఖ వెలుగు, బేస్తవారపేట, డిసెంబర్ 22)

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని సోమవారం మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డిలు మండల అభివృద్ధి కార్యాలయంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జితేంద్ర, మండల అభివృద్ధి అధికారి రంగనాయకులు, పట్టణ టిడిపి అధ్యక్షులు సైదులు, మండల టిడిపి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

---

## జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో సోమవారం నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరయ్యారు. అనంతరం సెమి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి, క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు ప్రతీకగా జరుపుకునే మహత్తర పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటి విలువలు మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ, ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులను జిల్లా ఎస్పీ బహుమతులను అందచేశారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, సీతారామరెడ్డి, పాస్టర్ యం ప్రసాద్, పోలీస్ కమిటీ చర్చి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు మీరితే లైసెన్సులు రద్దు వ్యవసాయ అధికారి దేవిరెడ్డి హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 22)



మండలంలోని ఎరువుల వ్యాపారుల తీరు పై వ్యవసాయ శాఖ నిఘా ముమ్మరం చేసింది. సోమవారం పొదిలిలోని పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆయన దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, గోదాముల్లో ఉన్న నిల్వలను క్షుణ్ణంగా సరిపోల్చారు. కాగితాల్లో ఉన్న నిల్వకు, ప్రత్యక్షంగా ఉన్న నిల్వకు తేడా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల సౌకర్యార్థం ప్రతిరోజూ దుకాణం వెలుపల స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని, అందులో ఏ రకమైన ఎరువులు ఎంత పరిమాణంలో ఉన్నాయో స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట విక్రయ ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు. నిల్వలు ఉన్నప్పటికీ లేవని చెప్పి కృత్రిమ కొరత సృష్టించే వారిపై ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలతో పాటు సదరు దుకాణాల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులకు సాగు సీజన్‌లో ఎరువుల ఇబ్బంది కలగకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

---

# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు అభివృద్ధి చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ పి రాజా బాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 22)

ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకును అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన ఛాంబర్‌లో రెడ్ క్రాస్ సంస్థను అభివృద్ధి చేయడానికి తీసుకో వలసిన చర్యలపై కమిటీ సభ్యులు మరియు అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థలో బ్లడ్ కొరత లేకుండా బ్యాంకులో బ్లడ్ నిల్వలు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 300 యూనిట్లు బ్లడ్ నిల్వలు చేయడానికి అవకాశం ఉందన్నారు. కానీ ఇప్పటి వరకు 100 యూనిట్ల రక్తం నిల్వలు మాత్రమే ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో జరిగే రాష్ట్ర పండుగలకు, ప్రత్యేక దినాలలో నిర్వహించే ఉత్సవాలలో బ్లడ్ క్యాంపు నిర్వహించి దాతల నుండి రక్త సేకరణ చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో స్టెప్ సీఇఓ శ్రీమన్నారాయణ, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఎం నరసింహారావు, సి ఆంజనేయులు, ఏ వెంకట్రావు, ఏ శ్రీనివాసరావు, డి రవి ప్రకాష్, బివిఎస్కే కుమార్, తదితరులు పాల్గొన్నారు.


